AP 4PG 03 06 2025 TUESDAY qxp_Layout 1 03-06-2025 05:58 AM Page 2



## రైతులకు భూమి సాగులో మెలకువలపై అవగాహన కార్యక్రమం



యాడికి, జూన్ 2(అనంత ప్రభ )
ఖరీఫ్ కోసం వేచి ఉన్న రైతులకు భూమి సాగులో మెలకువలపై అవగాహన కార్యక్రమాన్ని యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల సాగు వ్యయాన్ని తగ్గించడం నూతన ఆవిష్కరణలపై రైతులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రైతు కూడా మట్టి పరీక్షలు చేయించుకుని నేల ఆరోగ్య పత్రాలలో సూచించిన విధంగా ఎరువులను వాడినట్లయితే ఖర్చు భారం మరియు పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుందని, ఎరువులకు బదులుగా పచ్చిరొట్ట ఎరువులను వాడినట్లయితే భూసారం పెరుగుతుందని తెలియజేశారు, గ్రూపు విధానం ద్వారా డ్రోన్ 80 శాతం రాయితీ ద్వారా అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.ఎస్ సుధీర్ ఏ ఆర్ ఎస్ రేకులకుంట శాస్త్రవేత్త, డాక్టర్ కిషోర్ శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి, జహిరున్ వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ వ్యవసాయ అధికారులు మరియు రైతుల పాల్గొన్నారు

## వైయస్సార్ సిపి నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



యాడికి, జూన్ 2(అనంత ప్రభ )
యాడికి మండలము రాయల చెరువు గ్రామంలో యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు, రాయలచెరువు వైసీపీ సీనియర్ నాయకుడు తలారి నాగేష్ ఆధ్వర్యంలో ఈనెల 4న వైయస్సార్సీపీ నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టోర్ డీలర్ జే రషీద్, మూలా అనుమంత్ రెడ్డి, ఎం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్డు దారులకురేషన్ పంపిణీ



ఉరవకొండ,జూన్ 2 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం మేరకురాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పెద్దలు పయ్యావుల కేశవన ఆదేశాల మేరకుపెద్దముస్తూరు గ్రామం53రేషన్ దుకాణం వద్దనే కార్డు కార్డుదారులకు నిత్యసరసరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెట్టెం బో-సుఎం రామకృష్ణ స్టోర్ డీలర్ వెంకటప్పగ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## శింగనమల మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరణ



శింగనమల, జూన్ 2 (అనంత ప్రభ)
నూతన ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ సింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ఆమె తెలిపారు మండలంలోని గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు విద్యార్థినిలకు మధ్యాహ్నం భోజన సదు-పాయం కలదన్నారు అలాగే బాలికలకు నూతన ప్రభుత్వ వసతిగృహం ఉందన్నారు ఆహ్లాదకరమైన వాతావరణం కళాశాలలో మెరుగైన విద్య బోధన అందిస్తామని తెలిపారు.
2025 సంవత్సరం ఇంటర్ ఫలితాలు లో మొదటి .ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఫలితాలను కనబరిచారని తెలిపారు అలానే రాబోయే సంవత్సరం సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామన్నారు మండలంలోని విద్యార్థి విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కళాశాలలో దరఖాస్తు కొరకు సంప్రదించాలని కోరారు.

## నిస్సహాయ స్థితిలో పడివున్న వృద్ధుడికి సీఐ సూచన మేరకు వైద్యం చేయించిన ఆపద్బాంధవ ట్రస్ట్



ఉరవకొండ, జూన్ 2 ((అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం లో స్థానిక ఈశ్వరమ్మ గుడి వద్ద నిస్సహాయ స్థితిలో గత మూడు రోజులుగా పడిఉన్న వృద్ధుడిని గమనించిన స్థానికులు ఉరవకొండ పోలీసు స్టేషన్ లో అర్బన్ సీఐ మహానది గారికి కంప్లైంట్ ఇవ్వగా సీఐ మహానది గారు ఆపద్భాందవ ట్రస్ట్ వారికి విషయం తెలుపగా వెంటనే స్పందిస్తూ దీన స్థితిలో ఉన్న వృద్ధున్నీ ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు అతను కోలుకున్న త-రువాత పూర్తి వివరాలు కనుకొను కుటుంభ సభ్యులకు గాని,ఆశ్రమములో కానీ , ఏదైనా సత్రంలో గాని , వృద్ధుని ఏవరివైన గుర్తు పట్టి వివరాలు తెలిపితే అక్కడ వదులతామని ఆపద్భాందవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమం లో ఆపద్బాంధవ ట్రస్ట్ అధ్యక్షులు వేల్పుల మురళీ, షార్ట్ ఫిల్మ్స్ రాజు, నూర్, భాష తదితరులు పాల్గొన్నారు

## లో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు



ఆత్మకూరు, జూన్ 2 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిద్ధరాంపురం ఎంఎం హళ్లి గ్రామాల మధ్య విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ప్రత్యేక లైన్ ఏర్పాటుకు మండల తెదేపా నాయకులు భూమి పూజ చేశారు. ఆత్మకూరు మండలం పి. సిద్ధరాంపురం గ్రామానికి ఇటీవల 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే, కానీ ఎంఎం హళ్లి గ్రామానికి సిద్ధరాంపురం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి లైన్ అనుసంధానమై ఉండడంతో అధిక లోడ్ కారణంగా నిత్యం లో వోల్టేజ్ తో సిద్ధరాంపురం సబ్ స్టేషన్ లో మెయిన్ ట్రాన్స్ఫార్మర్లు, ట్రిప్ అయితుండడంతో విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు కాలిపోవడంతో ఆయా గ్రామాల రైతులు పంటలు వేసుకొని నష్టపోతున్న కారణంగా లో వోల్టేజ్ సమస్యను సిద్ధరాంపురం రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఆమె వెంటనే స్పందించి విద్యుత్ శాఖ జిల్లా అధికారులతో మాట్లాడి సిద్ధరాంపురం గ్రామానికి సెపరేట్ లైన్ ఉండాలిని సిద్ధరాంపురం సబ్స్టేషన్ నుండి లైను అనుసంధానం అయిన ఎంఎం పల్లి గ్రామా రైతులకు కూడా సపరేట్ లైన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించడంతో అధికారులు ఎంఎం హళ్లి గ్రామానికి సెపరేట్ లైన్ లాగే కి శాంక్షన్ చేశారు. అదేవిధంగా సపరేట్ లైన్ విద్యుత్ పనులను త్వరితగతన పూర్తి చేయాలని ఆదేశించడంతో అనంతపురం రూరల్ ఏడి రవి శంకర్ ,ఆత్మకూరు కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికారి శశాంక్ బాబు, ముఖ్య అతిథులుగా హాజరై సపరేట్ లైన్ పనులను పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హనుమంతప్ప చౌదరి, శ్రీనివాసులు, వన్నరప్ప, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, అక్కులన్న,పోతులూరి, బాబు నాయుడు, అమర్,సిద్ధరాంపురం , ఎంఎం హళ్లి గ్రామాల రైతులు, నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంత రూరల్, జూన్ 2 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన స్వగృహ ఆవరణం వైసిపి క్యాంప్ కార్యాలయం నందు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ , హిందూపూర్ పార్లమెంటరీ పరిశీలకులు రమేష్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించారు. జూన్ 4న తేదీన వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు సర్కార్ పై నిరసన గళం......!వెన్నుపోటు రాజకీయంతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రజలపై చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ జూన్ 4న "వెన్నుపోటు దినం" నిర్వహించనున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ "వెన్నుపోటు దినం" కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి ,శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ మరియు రాప్తాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో జూన్ 4న వెన్నుపోటు దినం ర్యాలీ ని విజయవంతం చేయండి.



కూడేరు, జూన్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ నందు సోమవారం రోజున వెన్నుపోటు దినం పై వైఎస్ఆర్సిపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాల హామీలు ను కూటమి ప్రభుత్వం అమలు చేయకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినం ప్రజలకు గుర్తుచేస్తూ ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై. విశ్వే-శ్వరరెడ్డి ఆధ్వర్యం లో జూన్ 4 వ తేదీ బుధవారం వెన్నుపోటు దినం ర్యాలీ ఉరవకొండ ఉరగాద్రి కళ్యాణమండపం నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఉరగాద్రి కళ్యాణ మండపం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జరుగు నిరసన ర్యాలీ లో అన్ని మండలాల వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు.ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అన్ని ప్రజాసంఘాల కమిటీల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల వైసీపీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం. నారాయణ రెడ్డి, వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి,యువజన అధ్యక్షులు ఇప్పేరు బోయ కేశన్న, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గం అధ్యక్షులు వడ్డే గంగాధర్, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ తోపుదుర్తి రామాంజినేయులు, పంచాయతీ రాజ్ నియోజకవర్గం అధ్యక్షులు సర్పంచ్ కమ్మూరు రంగారెడ్డి, యువజన విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథరెడ్డి, అలివిగొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆర్డిఓ కార్యాలయం దగ్గర ధర్నా.



అనంతపురం, జూన్ 2 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో ఈరోజు 2/5/2025 తేదీన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రాంతాలలో అద్దె గృహాలల్లో నివసించుచున్న నిరుపేదలు ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసనను తెలపడం జరిగినది . జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి చిన్నచిన్న కూలి పనులు చేసుకుని బతుకుతున్న నిరుపేదలు ఇంటి అద్దెలు పిల్లల స్కూల్ ఫీజులు ఆరోగ్య ఖర్చులు తదితర వాటికి వచ్చిన సంపాదనలో ఖర్చుపెట్టలేక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం , మేనిఫెస్టోలో అర్హులైన నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పక్క గృహాలను తాము అధికారంలోకి వస్తేనే వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఈనెల పండేడు తారీకు వస్తే సంవత్సరం అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచకుండా కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇంకా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తామని వీటి ద్వారా పేదలు అభివృద్ధి చెందుతారని అనేక హామీలు ఇచ్చి ఎన్నికలలో అత్యధిక ఎంపీ సీట్లను ఎమ్మెల్యే సీట్లను దక్కించుకున్నది. కానీ అధికారంలోకి వచ్చిన ఒక్క హామీని కూడా అమలు పరచకుండా ప్రజలను నిలువునా మోసం చేయడం జరుగుతున్నది. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి నిధులను కేటాయించకుండా రాజధాని నిర్మాణానికి పోలవరానికి నిధులను కేటాయిస్తూ రాయలసీమ పట్ల తీవ్ర వివక్ష చూపడం జరుగుతున్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో విపరీతంగా అప్పులు చేస్తున్నదని దీనివలన మరో శ్రీలంకను చేస్తున్నదని తీవ్రంగా వ్యతిరేకించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కేంద్రకంగా చేస్తూ ప్రజల మీద అధిక పన్నులను వేయడం జరుగుతున్నది . దీని మీద ఇప్పటికే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీద రావడం జరుగుతున్నది . ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి ఎర్రి స్వామి, అధ్యక్షులు దావీదు,కుమార్,ఉదయ్ తదితరులు మాట్లాడం జరిగినది .
ఈ కార్యక్రమంలో మాబు, నరసప్ప , రామిరెడ్డి, తిరుపాలు , నాగభూషణం , రత్నమ్మ, సరోజమ్మ , జయమ్మ , నల్లప్ప ఓబులయ్య ఈశ్వరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది .

## ఓబులేష్ పార్థవదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఓబులేష్ పార్థవదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, జూన్ 2 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ ఓబులేసు నిన్నటి రోజు తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆత్మకూరు గ్రామానికి చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఓబులేసు భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కార్యదర్శిగా హెచ్.మారుతి



కూడేరు, జూన్ 2 (అనంత ప్రభ)
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో రాష్ట్ర వైసీపీ జోనల్ ప్రెసిడెంట్ య-ువనేత ప్రణయ్ రెడ్డి సూచన మేరకు కూడేరు మండల వైసిపి పార్టీ సోషల్ మీడియా మండల కార్యదర్శి గా జయపురం గ్రామానికి చెందిన హెచ్.మారుతి అనే నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి పెద్దలు వై .విశ్వేశ్వర్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి మరియు రాష్ట్ర జోనల్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్ రెడ్డి కి కోడేరు మండలం సోషల్ మీడియా కార్యదర్శి హెచ్.మారుతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశ-ారు

## పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్న గౌస్ దంపతులను సత్కరించిన జిల్లా ఎస్పీ



అనంతపురం, జూన్ 2 (అనంత ప్రభ)
పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల సేవలందించి పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ ను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఘనంగా సత్కరించారు. మే నెల 31 వ తేదీన ఉరవకొండ రూరల్ సి.ఐ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేశారు. ఈనేపథ్యంలో... సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో సి.ఐ దంపతులకు ఎస్పీ సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఏ ఉద్యోగి అయినా పదవీ విరమణ పొందడం సహజమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలులోకెల్లా పోలీసుశాఖ కీలకమైందన్నారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. సుమారు మూడున్నర నుండీ నాలుగు దశాబ్దాలు సమాజం కోసం అహర్నిశలు కష్టించి పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది జీవితాలు సార్థకమన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ పాల్గొన్నారు

## 27వ, 28వ వార్డుల్లో నాణ్యతతో రోడ్డు పనులు - హరీష్ బాబు.



ధర్మవరం, జూన్ 2 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇటీవల 27వ మరియు 28వ వార్డుల్లో మంత్రి గారు స్వయంగా శంకుస్థాపన చేసిన రోడ్డు అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అధిక నాణ్యతతో చేపట్టబడింది. ఈ పనుల పురోగతిని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా పరిశీలించారు. 27వ మరియు 28వ వార్డు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తూ, బాధ్యత వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పనుల్లో ఎలాంటి విళంబం లేకుండా, నిర్మాణ నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. మన మంత్రి గారు ప్రజల సమస్యలను గుర్తించి, రోడ్డు వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఈ పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తవ్వాలన్నదే మా అభిమతం. ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు. ప్రాంత ప్రజలు అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

# పేదలకు ఇంటిస్థలాలు, పక్కాగృహాలుసంక్షేమఫలాలు అందించాలి

## డి.చిన్నప్పయాదవ్ సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు




శింగనమల, జూన్ 2 (అనంత ప్రభ)
శింగనమల సీపీఐ మండలసమితి అద్వర్యములో శింగనమలతహశీల్దార్ కార్యాలయముదగ్గర సీపీఐమండలకార్యదర్శి మధుయాదవ్ అధ్యక్షతనజరిగినది.
ఏపిసీపీఐ రాష్టసమితి పిలుపుమేరకు రాష్టవ్యాప్తంగా అన్నిమండలతహశీల్దార్ కార్యాలయములదగ్గర ఇంటిస్ధలాలు కోసముదర్నా పిలుపు లోభాగంగా శింగనమలమండలతహశీల్దార్ కార్యాలయముదగ్గరధర్నాచేసి తహశీల్దార్ బ్రహ్మయ్య సార్ వినతిపత్రము ఇవ్వడముజరిగింది.

ధర్నాసంధర్బంగా సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

గ్రామాలలో చాలామంది నిరు పేదలు ఇంటి స్ధలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోఅర్ధికఇబ్బందులతో
జీవనము చేసుకుంటు అవస్ధలు పడుచున్నారు ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్ధాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించే అనుగుణంగా ఉండే స్ధలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్ధలాలు కానీ ప్రైవేటు స్ధలాలు కానీ గుర్తించి వారికి స్ధలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిక్షేత్రస్ధాయిలో ఇంటింటీకీ సచివాలయము సిబ్బంది పరిశీలననివేశన స్ధలాలు,లేని వారిని పక్కాగృహలురానివారినిగుర్తించిఆన్ లైన్ ఆర్జీలను నమోదుచేసి అర్హులంధరికీ అందించాలి,కూటమిప్రభుత్వము,హామీఇచ్చినసూఫర్ సిక్స్ ఫథకాలనుతక్షణమే పేదప్రజలకు ఇవ్వాలి,ఉఫాదీహమీపథకముపనిచేసినకూలీలందరికీ పెండింగ్‌బిల్లులుఅందించాలి,ఉఫాదీహమిపనిదినాలు 200రోజులకుపెంచాలి, రోజువారికూలి 700రూ"పెంచాలి,పేదప్రజలంధరికి సంక్షేమఫలాలు అందించవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.
ఈకార్యక్రమములో సీపీఐమండల సహయకార్యదర్శులు, చేనేతమధు, చికెన్ బాషా,వ్వవసాయ కార్మికసంఘము మండల అద్యక్షులు,ఓబులపతి,సీపీఐ సీనీయర్ నాయకులు,వెంకటరెడ్డి,నారప్ప, రైతుసంఘము మండలఅద్యక్షకార్యదర్శులు, బయన్న,కె.చంద్రశేఖర్, మరియురామసుబ్బారెడ్డి, బండివెంకటరాముడు, నారాయణస్వామి,ప్రభాకర,రూప్లానాయక్, జయరాంనాయక్,చితంబరప్ప,రవిరెడ్డి, మదురెడ్డీ,దస్తగిరి,శీనా,రామాంజి,కిష్టా,ఆదెన్న,రాజప్ప,బాలిరెడ్డి,పెద్దన్నతదితరులుపాల్గోనడమైనది

## ఆంధ్రప్రదేశ్ కౌల్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



ఉరవకొండ, జూన్ 2 (అనంత ప్రభ)
ఏపీ కౌలు రైతులు సంఘం ఆధ్వర్యంలోతహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం అధ్యక్షులు రంగారెడ్డి నిర్వహించడం అయినది.
ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, వెంకటేసులు మాట్లాడుతూ నూతన కౌలు చట్టం అమలు చేసి ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు ఇవ్వాలని అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికీ 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని 90% సబ్సిడీతో విత్తనాలు పురుగుమందులు ఎరువులు ఇవ్వాలని ఈ క్రాఫ్ట్ నమోదు చేసి పండిన పంటలకు మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధర కల్పించాలని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకి గ్రామ పంచనామ ఆధారంగా పది లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని దేవాదాయ భూములు భూమిలేని నిరుపేదలకే కౌలుకు ఇవ్వాలి గతం నుండి సాగు చేస్తున్న దేవాలయ భూములను వారి కుటుంబ సభ్యులకి కౌలుకి ఇవ్వాలని సాగు చేసుకుంటున్నా దేవాదాయ భూములను రెవెన్యూ రికార్డులలో ఉన్నటువంటి తప్పులను సరిచేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్ రామ్మూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి రైతు సంఘం జిల్లా నాయకులు మధుసూదన్ సంఘం మండల నాయకులు రవి మురళి సుంకన్న ఆంజనేయులు పద్మావతి లక్ష్మమ్మ కుల్లాయప్ప సిద్ధప్ప ధనుంజయ గ్రామాల నుండి వచ్చినటువంటి కౌలు రైతులు మహిళల పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



యాడికి, జూన్ 2(అనంత ప్రభ)
అర్హులైన నిరు పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇంటిని నిర్మించి ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయములో చెప్పిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం భారతకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వల్ల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలాల కోసము దరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ సర్వే చేసి ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, మండల చేనేత కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, తాడపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, ప్రబోధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం



విడపనకల్, జూన్ 2 (అనంత ప్రభ)
విడపనకల్ మండల కేంద్రంలో ఉరవకొండ వైసిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడపనకల్ మండల కేంద్రంలో ఆవిష్కరించి,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరిన విడపనకల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడపనకల్లు మండల కన్వీనర్ కురుబ రమేష్,విడపనకల్ వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి,వైసిపి మండల ఉపాధ్యక్షుడు నాగేంద్ర,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలోనే దాదాపు 80% వరకు అమలు చేశారని,రెండేళ్లు పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ఎక్కడ సంక్షేమ పథకాలు ఆపలేదని తెలిపారు.ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ఊకుదంపుడు ఉపన్యాసాలు,ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని,ప్రజలను నిలువన మోసం చేశారు.దాని ఫలితమే ఈ కూటమి ప్రభుత్వంపై ఏడాదిలోపే ప్రజలలో వ్యతిరేకత ఏర్పడిందని,ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదని-ముంచే ప్రభుత్వమని,జగనే నయమని,చెప్పిందే చేస్తాడని,ఈ ప్రభుత్వం వచ్చింది వారి కార్యకర్తలు,నాయకులు జేబులు నింపడమే ఎజెండగా పెట్టుకున్నారే తప్ప,ప్రజలకు మేలుచేసేందుకు కాదని గ్రామాల్లోనే ప్రజలు ఎక్కడ చూసినా ఇలాంటి విషయాలే చర్చించుకుంటున్నారని,రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన ఈ కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా అర్థం అవుతుందని తెలియచేశారు.తల్లికి వందనం,రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వివిధ పథకాలు నెరవేరలేదు అని,కూటమి ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించి,వైయస్సార్సీపి నాయకులను లక్ష్యంగా చేసుకోవడంపై దృష్టి సాధించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,పెన్షన్లలో స్వల్ప పెరుగుదల తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని కూటమి పార్టీ గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశాయి సిద్ధార్థ, గిరిబాబు,రాజశేఖర్, రామాంజనేయులు రెడ్డి, ఉమాశంకర్, హంపయ్య, ధనుంజయ్య రెడ్డి, తిమ్మరాజు, హనుమంతు,రాఘవేంద్ర,షణ్ముఖ గౌడ్, మాలాపురం రామాంజనేయులు, ఓబులప్ప, నాగరాజు,శ్రీరాములు, మల్లికార్జున్ రెడ్డి,పెద్దన్న, రామన్న, సోమశేఖర్,అశోక్,దామోదర్ రెడ్డి,రమేష్ రెడ్డి,కావలి వెంకటేష్, శ్రీనివాసులు, మహేష్, మడకశిర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.







# అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా?

## పాలలో ఇది కలుపుకొని తాగండి

ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.


ఇదొక్కటి చాలు
హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే
ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు



రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్త పోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

# పిసిఓఎస్ సమస్యతో బాధపడే మహిళలు తినాల్సిన, తినకూడని ఆహార పదార్థాల జాబితా ఇదిగో




పిసిఓఎస్ సమస్యతో బాధపడే మహిళలకు ఏం తినాలి? అన్న విషయంలో చాలా సందేహాలు ఉంటాయి.పిసిఓఎస్ లేదా పాలీ సిస్టిక్ ఓవరీ సింర్రోమ్ అనేది ప్రపంచవ్యాప్తంగా 10 శాతం కంటే ఎక్కువ మంది మహిళలను వేధిస్తున్న హార్మోన్ల రుగ్మత. పిసిఓఎస్ ఉన్న మహిళల్లో ఆండ్రోజన్ హార్మోన్ అధిక స్థాయిలో ఉత్పత్తి అవుతుంది. ఇది ఒక మగ హార్మోను. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. అంతేకాదు టైప్2 డయాబెటిస్, రక్తపోటు, డిప్రెషన్ వంటివి వీరిలో త్వరగా వస్తాయి. జుట్టు అధికంగా పెరగడం, మొటిమలు రావడం, బరువు త్వరగా పెరగడం, పీరియడ్స్ సరిగా రాకపోవడం వంటివి కూడా వీరిలో ఎక్కువగా కనిపిస్తాయి. గర్భం ధరించడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే పిసిఓఎస్ సమస్యతో బాధపడుతున్న మహిళలు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి.

**పాలకు బదులు**
ఈ సమస్యతో బాధపడుతున్న మహిళలు పాల వినియోగం వల్ల మరింతగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. 2013లో చేసిన అధ్యయనం ప్రకారం తక్కువ పాల ఉత్పత్తులను తీసుకునే వారితో పోలిస్తే, ఎక్కువ మొత్తంలో పాల ఉత్పత్తులను వినియోగించే పిసిఓఎస్ స్త్రీలు ఇన్సులిన్ నిరోధకతను అధికంగా కలిగి ఉంటారు. అయితే వ్యక్తికి వ్యక్తికి ఈ ఫలితం భిన్నంగానే ఉన్నట్టు కూడా అధ్యయనం చెప్పింది. పాల ఉత్పత్తులు మీకు సరిపడకపోతే ప్రత్యామ్నాయంగా ఓట్స్ పాలు, బాదం పాలు, సోయా పాలను ఎంచుకోవడం మంచిది. పనీర్‌కు బదులుగా సోయాతో చేసిన టోఫూను తినవచ్చు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com